ఆంధ్రజ్యోతి
andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 43.1 ; కనిష్ఠం 26.6
నిజామాబాద్
జిల్లా వార్తలు
5
గురువారం 18 ఏప్రిల్ 2024





- వైభవంగా సీతారాముల కల్యాణం
- రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
- సీతారామచంద్రుడికి నీరాజనాలు పలికిన భక్తులు
- ఆలయాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు
- జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన శ్రీరామ నవమి వేడుకలు

ఖిల్లా రామాలయంలో..



సుభాష్‌నగర్ రామాలయంలో..



కల్యాణం.. కమనీయం



వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య జగదానందుని కల్యాణం నేత్రపర్వంగా సాగింది. బుధవారం జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అభిజిత్ లగ్నం శుభముహూర్తాన సీతారాముల వారి కల్యాణాన్ని వైభవంగా జరిపారు. వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి తరించారు. ప్రముఖ రామక్షేత్రమైన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, పోచంపాడ్ కోదండరామాలయం, గుండారం రామాలయం, బబాలహనుమాన్, ఖిల్లా రఘునాథ రామాలయం, శక్కర్‌నగర్ రామాలయం, సుభాష్‌నగర్ రామాలయం, ఆర్మూర్, బోధన్‌లోని రామాలయాల్లో కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. – న్యూస్ నెట్‌వర్క్, నిజామాబాద్



ఇందూరు తిరుమలలో..



రెంజర్లలో కోదండ రామాలయంలో..

ఇందూరు తిరుమలలో..

బోధన్ శక్కర్‌నగర్ శ్రీరామాలయంలో..

ధర్మసమాజ్ పార్టీ
ఎంపీ అభ్యర్థిగా సుమన్



మాట్లాడుతున్న సుమన్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 17: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ తరఫున నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఖండెల సుమన్‌ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారాదన్ మహరాజ్ ప్రకటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి ఖండెల సుమన్ మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు పార్టీలు రెడ్డి, వెలమ అగ్రకులాలు కలిసి బీసీ, ఎస్సీ, ఎస్టీలను ముంచడానికి సిద్ధమయ్యాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజాన్ని అప్రమత్తం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసేందుకు సిద్ధపడిందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరు ధర్మ సమాజ్ పార్టీని ఆశీర్వదించాలని సుమన్ కోరారు.



అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేస్తున్న దృశ్యం

కరీంనగర్, నిజామాబాద్ నుంచి
డీబీపీ అభ్యర్థుల పోటీ


కవాడిగూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ(డీబీపీ) తరఫున కరీంనగర్, నిజామాబాద్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కరీంనగర్ నుంచి మాతంగి హనుమయ్య, నిజామాబాద్ నుంచి గోలి నరేష్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించి వారికి బీ-ఫారాలు అందజేశారు. ప్రజలు దళిత బహుజన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.



పాఠశాల నుంచి వెళ్లిపోయిన గంగోత్రి, నజియాలు

ఇద్దరు చిన్నారుల అదృశ్యం

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 17: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు బాలికలు గంగోత్రి, నజియాలు కనిపించకుండా పోయినట్లు పట్టణ సీఐ చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు. వీరు ఇరువురికి తల్లిదండ్రులు లేకపోవడంతో బాల సదనంలో ఉంటూ హరిజనవాడ పాఠశాలలో చదువుకుం టున్నారని తెలిపారు. ఈనెల 13న యాథవిధిగా పాఠశాలకు వెళ్లిన బాలికలు పాఠశాలలో ఉపాధ్యాయులకు చెప్పకుండా బయటకు వెళ్లిపో యారు. వారి గురించి చుట్టు పక్కల వెతికినా జాడ తెలియకపోవడంతో బాలసదనం ఇన్‌చార్జి గంగూబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గతంలో గంగోత్రి అనే బాలిక రెండు సార్లు వెళ్లిపోగా వెతికి తీసుకువచ్చారని వీరి ఆచూకి తెలిసిన ఎవరైన కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు.



నేటి నుంచి నామినేషన్లు



- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికారులు
- ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు
- 26న నామినేషన్లను పరిశీలించనున్న అధికారులు
- 29 వరకు నామినేషన్ల విత్‌డ్రాకు అవకాశం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్న కలెక్టర్, సీపీ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు


నిజామాబాద్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల కోసం గురువారం నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన సీపీ కల్మేశ్వర్‌తో కలిసి మాట్లాడారు. ఈ ఎన్నికల కోసం గురువారం నుంచి నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ చేస్తామన్నారు. ఈ నెల 25 వరకు నామినేషన స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన చేపడుతామని తెలిపారు. ఈనెల 29 వరకు నామినేషన్ల విత్‌డ్రాకు అవకాశం ఉందన్నారు. నామినేషన్ వేసే సమయంలో అభ్యర్థులు జనరల్ వారికి 25వేల రూపాయల దరావత్ చెల్లించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.12,500 దరావత్ చెల్లించాలన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఈ ఎన్నికల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశామన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రస్తుతం నమోదైన కొత్త ఓటర్లు కలిపి ఇప్పటి వరకు 17లక్షల 1,573 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. వీరిలో పురుష ఓటర్లు 8లక్షల 4,568, మహిళా ఓటర్లు 8లక్షల 96,915 మంది ఉన్నారన్నారు. వీరితో పాటు ఇతర ఓటర్లు 90 మంది ఉన్నారని ఆయన తెలిపారు. మొత్తం పార్లమెంట్ పరిధిలో 1807 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్మూర్‌లో 217, బోధన్‌లో 246, నిజామాబాద్ అర్బన్ 289, నిజామాబాద్ రూరల్ 293, బాల్కొండ 246, కొరుట్ల 262, జగిత్యాల 254 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో మొత్తం 936 ఆవాసాలు ఉన్నాయన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో 506 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని ఆయన తెలిపారు. పార్లమెంట్ పరిధిలో పీడబ్ల్యూడీ ఓటర్లు, 85 ఏళ్లు దాటిన వారందరికి ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ రెండు వర్గాల ఓటర్లు పార్లమెంట్ పరిధిలో 51,055 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 7,769 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ పరిధిలో 202 మంది సెక్టోరియల్ అధికారులను కూడా నియమిస్తున్నామని ఆయన తెలిపారు. ఇవేకాకుండా పార్లమెంట్ పరిధిలో మొత్తం 22 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి బృందాలను నియమించామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 15లక్షల 89,130 రూపాయలు సీజ్ చేశామని కలెక్టర్ తెలిపారు.

భారీ బందోబస్తు ఏర్పాటు : సీపీ కల్మేశ్వర్

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల కోసం పూర్తిస్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సీపీ కల్మేశ్వర్ సింగనెవార్ తెలిపారు. కలెక్టరేట్ చుట్టుపక్కల 200 మీటర్ల వరకు 144 సెక్షన్‌ను నామినేషన్ల సందర్భంగా విధిస్తున్నామని ఆయన తెలిపారు. కలెక్టరేట్‌లో నామినేషన్ కేంద్రం ఉండటం వల్ల నామినేషన్ వేసే సమయంలో కేవలం ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తామని ఆయన తెలిపారు. కలెక్టరేట్‌కు అభ్యర్థులతో వచ్చే అనుచరులను 200 మీటర్ల దూరంలోనే నిలిపివేస్తామని తెలిపారు. నామినేషన్ వేసే సందర్భంగా ర్యాలీలను తీసేవారు ముందే సువిదా యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని సీపీ కల్మేశ్వర్ సింగనెవార్ తెలిపారు. జిల్లాలో గన్ లైసెన్సు ఉన్న వారి నుంచి స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్‌డీవో రాజాగౌడ్‌లు పాల్గొన్నారు.




భానుడి భగభగలు

- జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతల నమోదు
- ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 17: జిల్లాలో భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. రికార్డు స్థాయిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవు తుండటంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. నాలుగైదు రోజుల క్రితం జిల్లాలో కురిసిన వర్షాలతో కొంత ఉపశమనం పొందిన ప్రజలు తిరిగి భానుడు తన ప్రభావాన్ని చూపుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకి జిల్లాలో పగటి పూట, రాత్రి పూట ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. బుధవారం జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43.1, కనిష్ఠ ఉష్ణోగ్రత 26.6గా నమోదు అయ్యింది. పగటిపూట ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు రాత్రిపూట ఉక్కపోతతో సతమతమవుతున్నారు. దీంతో చల్లదనం కోసం కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. ఉదయం 11 దాటితే చాలు రోడ్ల పైకి వచ్చేందుకు ప్రజలు బయపడుతున్నారు. సాయంత్రం 5గంటల తర్వాతనే ప్రజలు బయటకు వస్తున్నారు. ఏప్రిల్ నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు నమోదు కావడంతో మే నెలలో మరింతగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయోనని ప్రజలు జంకుతున్నారు. అత్యవసరం అయితే తప్ప దూర ప్రయాణాలు పెట్టుకోవద్దని, మధ్యాహ్న సమయంలో ప్రజలు బయటకు రావద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

బుధవారం నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా..

నిజామాబాద్ నార్త్‌లో 43.1/26.6 గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. బోధన్ మండలం కల్దుర్కిలో 42.3, 26.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బెల్లాల్‌లో 41.7, 24.9, మాక్లూర్ మండలం లక్మాపూర్‌లో 41.7, 26.2 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. జిల్లాలోని 16 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు, 14 ప్రాంతాల్లో 41డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.



యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్
యశోద మెడికల్ సెంటర్
ఎచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, సరస్వతి నగర్, నిజామాబాద్
(19-04-2024, శుక్రవారం)
క్యాన్సర్, హెమటాలజీ కన్సల్టేషన్
ప్రతి నెల 3వ శుక్రవారం, ఉ॥ 11 గం॥ - సా॥ 4:00 గం॥
సంప్రదించవలసిన వారు:
అసాధారణ మచ్చలు, గడ్డలు, మానని పుండ్లు, రొమ్ములో నొప్పిలేని కణతులు, దగ్గినప్పుడు రక్తం రావడం, ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, రక్తహీనత, అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు
డా॥ భాను ప్రకాష్ బండ్లమూడి
MD (Manipal), DM (JIPMER)
అపాయింట్‌మెంట్ కొరకు: 709 368 3939 | 709 368 3939

వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుకు అప్పగించేందుకు కుట్ర

● కిసాన్ సంయుక్త మోర్చా రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్

పెద్దబజార్, ఏప్రిల్ 17: వ్యవసాయ రంగాన్ని పెట్టుబడిదారులకు అప్పగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని కిసాన్ సంయుక్త మోర్చా రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ అన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లాకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతువ్యతిరేక విధానాలకు పాల్పడి 750మంది రైతులను బలితీసుకుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మోదీ సర్కార్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎంపీ అర్వింద్ రైతులను మోసం చేశాడని అన్నారు. సమావేశంలో ఎస్‌కేఎం నాయకులు వెంకట్రాములు, దేవరాం, వేల్పూర్ భూమయ్య, కంజర్ భూమయ్య, గంగాధర్, వెంకటేశం పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వి.ప్రభాకర్

గ్రంథాలయ భవనంలో బోరు ఏర్పాటు

రుద్రూరు, ఏప్రిల్ 17: మండలకేంద్రంలో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి బుధవారం బోర్‌ను డ్రిల్లింగ్ చేయించారు. గ్రంథాలయంలో నీటి వసతి లేకపోవడంతో 8నెలలుగా నిరుపయోగంగా ఉంది. ఈ సమస్యను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ ఇటీవల ఏనుగు రవీందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన అధికారులను సంప్రదించి బోరును వేయించారు.

RE RELEASING ON TOMMAROW
ADVANCE BOOKING FULL SWING



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.30,3.00,6.30,9.30
దేవి - ఆర్‌టిసిక్రాస్‌రోడ్స్ 8.00am | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 8.00,11.10
భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.30am | తారకరామ - కాచిగూడ 8.00am
మహాలక్ష్మి 70 - కొత్తపేట 8.05am | వృష్ణ 70 - కాటేదాన్ 11.15,6.00
BR హైటెక్ 70 - మాదాపూర్ 8.00am | శ్రీసాయిరంగ - మియాపూర్ 7.30am
భుజంగ 70 - జీడిమెట్ల 8.00am | శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
సుష్మ 70 - వనస్థలిపురం 8.00am
సాయిరంగ - మియాపూర్ 7.30am | శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15am
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am (special morning Show)
ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.35
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25
సినీమార్క్ - ఆర్.సి.పురం 10.15,1.25,7.35,10.30
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.30,7.35
GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల


మెట్రో 70ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30
అర్జున్ 70ఎంఎం - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.30am
PRK FILMS 8919077130/9154578901

రేపే బ్రహ్మాండమైన విడుదల


శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి - కొత్తపేట 11.15,6.15 | SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 6.00,9.00 | వృష్ణ 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 6.30pm | ఏఎంబీ - నార్సింగ్ 1.50pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 7.25pm
RAAMA FILMS 98490 10099

రేపే బ్రహ్మాండమైన విడుదల


వెంకటరమణ/సర్వాపీత కాంప్లెక్స్ - కాచిగూడ | శ్రీసాయిరాజా 70ఎంఎం - ముషీరాబాద్
SRI VEERABHADRA FILM DISTRIBUTORS

రేపే బ్రహ్మాండమైన విడుదల


ONE MEDIA (GANESH) 9296509333

SUPER HIT నేడే చూడండి


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30 | శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.30,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATE 150/- PER TICKET రేపే బ్రహ్మాండమైన విడుదల


సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
అంజలి 70 - సికింద్రాబాద్ 6.15,9.15 | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45 | SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15
SV సినీప్లెక్స్ 70ఎంఎం - పటాన్‌చెరు | వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.45pm | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00am | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.10am
SRIMANI ENTERTAINMENTS 9849703118



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.15pm
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,6.30 | కుమార్ 70 - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | ఇంద్ర పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 2.30pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

జిల్లా వ్యాప్తంగా ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం


కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

బోధన్‌రూరల్,ఏప్రిల్17: బోధన్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంతో పాటు సాలూర, బోధన్ మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శక్కర్‌నగర్ రామాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని చూడడానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీగా సంఖ్యలో తరలివచ్చారు. అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. రామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయ యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు.


ఆర్మూర్‌లో తలంబ్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

డిచ్‌పల్లి,ఏప్రిల్17: చారిత్రాత్మక ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం అంగరంగవైభోపేతంగా సాగాయి. రామాలయంలో సీతరాముల వేడుకలను పురష్కరించుకొని పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. ఉదయం 11గంటలకు శ్రీరాముని జననం (డోల రోహనం) నిర్వహించగా,12.01 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు సుమిత్ శర్మ దేశ్ పాండే ఆధ్వర్యంలో వేద పండితులు సీతరాముల కల్యాణం నిర్వహించారు. సీతరాముల కల్యాణం భక్తుల జయజయ ధ్వానల నడుమ రాముడు సీతమ్మ తల్లిమెడలో తాళికట్టారు. రామనవమి సందర్భంగా ఆలయ ప్రధాన ధర్మకర్త గజవాడ రాందాస్‌గుప్తా కుటుంబ సభ్యులు సీత రాములకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు, పుస్తే మట్టెలు సమర్పించారు.

● కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు

సీతరాముల కల్యాణ వేడుకలను బీజేపీ ఎంపీఅభ్యర్థి అర్వింద్, బీఆర్ఎస్ఎంపీఅభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌లు వేర్వేరుగా హాజరైప్రత్యేకంగా తిలకించారు.

● కల్యాణ వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంలో జరిగిన సీతరాముల కల్యాణోత్సవంలో స్థానిక ఎమ్మెల్యేభూపతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. కల్యాణం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..శ్రీరామ చంద్ర స్వామి అనుగ్రహంతో ప్రజల అంత సుభిక్షంగా ఉండాలని,భగవంతున్ని ఆకాంక్షించారు. ఖిల్లా రామాల యాన్ని పర్యటక క్షేత్రంగా తీర్చిదిద్దెల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

● ధర్మారం(బి) ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు

శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఇటీవలే నూతనంగా తీసుకొచ్చిన సీతరాముల కు ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రావుల బ్రహ్మానందం వేద బ్రాహ్మణులచే నవమి వేడుకలను వైభోపేతంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమం జరిగింది.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం సీతరాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిద్దులగుట్ట రామాల యంలో సీతరాముల కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి హాజరై తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గోవింద్‌పేట్‌లో పిప్రి, మంథని, దేగాం, మచ్చర్ల గ్రామాలలో సీతరాముల కళ్యాణంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా చేపూర్ గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో సీతరాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రుద్రూరు: రుద్రూరు మండల కేంద్రంతో పాటు అక్బర్‌నగర్, అంబం (ఆర్) గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ క్యాంప్, ఆయా గ్రామాలలో బుధవారం శ్రీరామనవమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాలలో హనుమాన్ స్వాములు, పాల్గొన్నారు.

రెంజల్: మండల కేంద్రంతో పాటు తాడ్‌బిలోలి, నీలా క్యాంప్, కందకుర్తి, దూపల్లి, కళ్యాపూర్, కూనేపల్లి, బాగేపల్లి, వీరన్నగుట్ట, బోర్గాం గ్రామాలలో బుధవారం శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయమే ఆలయాలకు చేరుకుని వేద పండితులు శ్రీనివాస్ మంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తాడ్‌బిలోలి రామాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రావు సతీమేతంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాము సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దత్తు రెడ్డి, సాయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంలో దేవుని కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోస్రా: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీరాముని విగ్రహాలకు అభిషేకం, హోమం, వేద మంత్రాలతో అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోస్రా రామాలయం ధర్మకర్త దినేష్ రెడ్డి దంపతులు, పురోహితులు శ్రీనివాస్, నవీన్, విజయ్, నరేష్, ధీరజ్, భజరంగ్ దళ్ కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేట: శ్రీరామ నవమి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నవీపేట, అంజుమాన్ ఫారం, బినోల, జన్నేపల్లి, నిజాంపూర్, యంచ, అభంగపట్నం తదితర గ్రామాలలోని రామాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోటగిరి: కోటగిరి, పొతంగల్ మండలాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాలను ముస్తాబు చేశారు. సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగా సాగింది. మండలంలోని కోటగిరి, ఎక్లాస్‌పూర్ క్యాంప్, కొత్తపల్లి క్యాంప్, రాంపూర్, అడ్కాస్‌పల్లి, పొతంగల్, ఎత్తొండ క్యాంప్‌లలో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా సాగాయి.

నవీపేట: శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. సీతారామ లక్ష్మణ అంజనేయుడితో కూడిన భారీ చిత్రపటాన్ని ప్రత్యేక రథంలో ఉంచి మండల కేంద్రంలోని పుర వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.

పెర్కిట్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సీతరాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు బ్రహ్మశ్రీ వేదంతం గోపికృష్ణశర్మ వారి శిష్యులతో కలిసి, అస్థాన పండితుడు కుమార్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీని వాస్, స్థానిక కౌన్సిలర్‌లు, ఆర్మూర్ సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, సభ్యులు, అన్ని కులాల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి, కోడిగెల మల్లయ్య, బోండ్ల ఆనంద్, అజారి సతీష్, పొద్దుటూరి చరణ్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, రవి, కొంతం మురళీ, అలిశెట్టి నరేష్, బట్టు శంకర్, ఆలయ కమిటీ, సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని ఎడపల్లి, ఏఆర్పీ క్యాంపు, జైతాపూర్, పోచారం, రాణాకలాన్ గ్రామాలలోనిశ్రీ రామ మందిరాలలో బుధవారం శ్రీ రామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయా గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలను భక్తులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి భక్తులు, ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీసభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండల ప్రజలు బుధవారం శ్రీరామనవమి వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామ గ్రామాన వివిద ఆలయా ల్లో సీతారాముల కల్యానోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విశ్వహిందుపరిశత్, ఆర్ ఎస్ఎస్, భజరంగ్‌దళ్ సభ్యులు, హనుమాన్ దీక్షపరులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.


ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్


ఖిల్లా రామాలయంలో ఎంపీ అర్వింద్ పూజలు

భీమ్‌గల్ రూరల్: శ్రీరామ నవమి సందర్భంగా భీమ్‌గల్ పట్టణంలోని రామాలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా కొనసాగాయి. మధ్యాన్నం 12 గంటలకు ఆలయాల్లో సీతారాముల కళ్యాణ ఘట్టాన్ని ఆలయ అర్చకులు భక్తుల భక్తి శ్రద్దల మధ్య పూర్తిచేశారు. భీమ్‌గల్ పట్టణంలోని మోక్షానంద ఆశ్రమంలో, బాబాపూర్, బాబానగర్ రామాలయంలో, పిప్రి గ్రామంలోని రామలొద్దిలో కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. కళ్యాణ ఘట్టాన్ని తిలకించడానికి రామలొద్దికి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. రామాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయాగ్రామాల్లో సాయంత్రం సీతా రాముల శోభయాత్ర అంజన్న భక్తులు నిర్వహించారు.

మాక్లూర్ మండలంలోని డీకంపల్లి గ్రామంలో ఆలయంలో జరిగిన సీతరాముల కళ్యాణంలో బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో విఠల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ శ్రీనివాస్, ప్రశాంత్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: మండలంలోని రెంజర్ల గ్రామంలో గల కోదండ రామాలయంతో పాటు బాల్కొండ మండలం కిసాన్‌నగర్ రామాలయంలో బుధవారం 12.30గంటలకు సీతరాముల కళ్యాణం అందరంగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

మెండోర: మండలంలో పోచంపాడ్ శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకల్లో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంటల ఎంపీపీ బురుకల సుకన్య కమలాకర్, జడ్పీటీసీ తలారి గంగాధర్, డీసీసీబీ డైరెక్టర్ నాగంపేట్ శేఖర్, మచ్చర్ల రాజారెడ్డి, సామ గంగారెడ్డి, సాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండలంలోని కోమటిపల్లి, నడ్కుడ, డొంకేశ్వర్ గ్రామాలలో గ్రామాభివృద్ది కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతరాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ది కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

మోర్తాడ్: మండలంలో రామ నవమి ఉత్సవాలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకున్నారు. స్థానిక రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా జరుపుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.







మత్తడి పోచమ్మ ఆలయం సమీపంలో ఎలుగుబంటి సంచారం


ఎలుగు బంటి సంచరిస్తున్న దృశ్యం

లింగంపేట, ఏప్రిల్ 17: లింగంపేట మండల కేంద్రంలోని చారిత్రక ఆలయం మత్తడి పోచమ్మ ఆలయం సమీపంలో ఎలుగుబంటి సంచరిస్తుందని భక్తులు భయాందోళన చెందుతున్నారు. ప్రతీ ఏటా ఉగాది పర్వదినం నుంచి ఐదు రోజులు పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఇటీవల జాతర ఉత్సవాలు ముగిశాయి. ఉత్సవాల అనంతరం జిల్లాలోని అయా మండలాలకు చెందిన భక్తుల కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు ప్రతీ రోజు అమ్మవారి వద్ద మొక్కులు తీర్చుకునేందుకు వస్తుంటారు. ఇదే క్రమంలో మంగళవారం లింగంపేట, ఐలాపూర్ గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి మొక్కులు తీర్చుకుని తమ ఇండ్లకు వెళ్లుతుండగా రాత్రి 7గంటల ప్రాంతానికే రోడ్డుపై ఎలుగుబంటి కనిపించడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని చూసి ఎలుగుబంటి సమీపంలోని అడవులలోకి పారిపోయిందని వారు తెలిపారు. ఆలయ సమీపంలో ఎలుగుబంటి సంచరించడం వలన భక్తులు, గ్రామసమీపంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెద్ద వాగులోను నీరు లేకపోవడంతో దగ్గరలోని పంట పొలాల్లో తాగునీటి కోసమే వస్తుందని వారు అంటున్నారు. అటవి అధికారులు స్పందించి ఎలుగుబంటిని బందించి ఇతర అడవులలో వదిలి వేయాలని వారు కోరుతున్నారు.

నామినేషన్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులు

మద్నూర్, ఏప్రిల్ 17: లోక్‌సభ ఎన్నికల కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. ఈ నెల 18న నోటిఫికేషన్‌కు అధికారులు సన్నద్ధంచేస్తుండగా, నామినేషన్ల ఘట్టం మొదలు కానుంది. ప్రధాన పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించడంతో సర్వం సిద్ధమైంది. ఈ నెల 25వరకు మాత్రమే నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉండటంతో శుభమూ హుర్తాలు, బలాలు చూసుకుంటున్నారు. వేద పండితులను ఆశ్రయిస్తూ తమకు అనువైనతేదీలు తెలుసుకుంటున్నారు. ప్రధాన పార్టీల నేతలు నామినేషన్ రోజు తమ సత్తా చాటేలా బారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 18న నామినేషన్ల ఘట్టానికి తెర లేపనుండటంతో లోక్‌సభ సమరం వేడెక్కనుంది. తమ అభ్యర్థులు బలం, జన్మ నక్షత్రం ప్రకారం ఏ రోజు నామినేషన్ వేస్తే సత్ఫలితాలుంటాయని వేద పండితులను ఆశ్రయిస్తున్నారు. పార్టీ అధిష్టానం నుంచి వస్తున్న ఆదేశాల మేరకు నామినేషన్ల దాఖలుకు సిద్ధం అవుతున్నారు. 19, 23, 25 తేదిలు తిథి నక్షత్రాల ప్రకారం శుభ ఘడియలు కావని, ఆ రోజుల్లో నామినేషన్లువేయడం సబబు కాదని వేద పండితులు చెబుతుండటంతో 18, 20, 21, 22, 24 తేదిల్లో అభ్యర్థులు నామినేషన్లువేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

బీర్కూర్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

బీర్కూర్, ఏప్రిల్ 17 : బీర్కూర్ మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు వైభవోపేతంగా జరుపుకున్నారు. బీర్కూర్ మండల కేంద్రంలోని కోదండ రామాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రుని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భజాభజంత్రీలు, వేద మంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. రామాలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హాజీపూర్ తండాలో జగదాంబ మాతా, సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన


విగ్రహ పతిష్ఠాపనలో పాల్గొన్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 17 : ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన జగదాంబ మాత, సేవాలాల్ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠపన మహోత్సవాలను ఘనంగా ప్రారంభమైనట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మొదటి రోజు బుధవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వర్గం, మాతృక, నవగ్రహ క్షేత్ర పాలక తదితర పూజా కార్యక్రమలు నిర్వహించారు. ఈ ప్రతిష్ఠాపనలో జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ హాజరయ్యారు. పూజారి రాజు పంతులు పాటిల్‌కు ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా తండా పెద్దలు శా లువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షు లు నర్సింలు, నరేష్, గణేష్‌నాయక్, శంకర్, తులసి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బీర్కూర్, ఏప్రిల్ 17 : బీర్కూర్ మండలం బైరాపూర్ గేట్ వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నీరడి సాయిలు (45) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. లింగాపూర్ గ్రామానికి చెందిన నీరడి సాయిలు ద్విచక్ర వాహనంపై మంగళవారం బీర్కూర్ సంతకు వచ్చాడు. రాత్రి స్వగ్రామానికి వెళుతున్నాడు. సరిగ్గా బైరాపూర్ గేట్ వద్ద ఎదురుగా వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో సాయిలు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా రక్తస్రావం జరిగింది. 108 వాహనంలో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సాయిలు మృతి చెందినట్లు వైద్యులుపరీక్షించి చెప్పారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయనున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

అడ్లూర్ ఎల్లారెడ్డి కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

సదాశివనగర్,ఏప్రిల్ 17:సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగారెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి, మండల యూత్ అధ్యక్షుడు అన్వేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాలమల్లఅశోక్, ఉపాధ్యాక్షుడి గా మోసర్లరాములు, సీతగారి రాజయ్య,తండరాజు, ప్రధానకార్యదర్శిగా ఆకుల కృష్ణ, కార్యదర్శులుగా బొల్లిపల్లి రాములు, ఎడ్లబాలరాజు, కోశాధికారిగా ఆస శంకర్, సోషల్‌మీడియా కన్వీనర్‌గా నితిన్‌గౌడ్,బీసీ సెల్‌అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యాక్షుడిగా లింగం,ఎస్‌సెల్ అధ్యక్షుడిగా ఆస రాజయ్య, మైనార్టీసెల్ అధ్య క్షుడిగా అబ్దుల్ రహీం, సలహాదారులుగా రెడ్డిసాయిలు, రమేష్‌యూత్ అధ్య క్షుడిగా భరత్, ఉపాధ్యాక్షుడిగా భాను, ప్రధాన కార్యదర్శిగా రామ్‌శెట్టి కృష్ణలను కమిటీ సభ్యులు ఎన్నుకు న్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావుకు నూతనకార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చలి వేంద్రం ప్రారంభించిన ఎస్సై

పెద్ద కొడప్‌గల్. ఏప్రిల్ 17: జుక్కల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం జుక్కల్ ఎస్ఐ సత్యనారాయణ చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతు వేసవి కాలంలో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు దాహార్తితో ఉంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు పోలీస్ స్టేషన్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంబించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్‌వార్ వినోద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పులకించిన భద్రగిరి

భద్రగిరి పులకించింది.. భక్తకోటితో హోరెత్తింది. పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో బుధవారం సీతారాముల కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజాము నుంచే మొదలైన వేడుక మధ్యాహ్నం ముత్యాల తలంబ్రాలతో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరీ శాంతికుమారి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. డిప్యుటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పీఎస్ నరసింహ, హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఐజీ ఏవీ రంగనాథ్, టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, దేవనాథ రామానుజ జీయర్‌స్వామి తదితరులు తరలివచ్చి కల్యాణ వేడుకను తిలకించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో భద్రాచలం కోలాహలంగా మారింది. -భద్రాచలం

కన్నుల పండువగా సీతారాముల కల్యాణ వేడుక



జీలకర్రబెల్లంను భక్తులకు చూపుతున్న దృశ్యం



కళ్యాణం వీక్షిస్తున్న మంత్రి సురేఖ, సీఎస్ శాంతికుమారి



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



స్వామివారి ఊరేగింపు



ద్వారకా తిరుమల దేవస్థానంవారి పట్టువస్త్రాలు



గౌతమీ నదిలో పుణ్య స్నానాలు



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

● సిగ్నల్ వ్యవస్థను పరిశీలించిన సీపీ

ఖిల్లా, ఏప్రిల్ 17: నగరంలో కూడళ్లవద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థను బుధవారం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ శింగేనేవార్ పర్యవేక్షించారు. సిగ్నల్ వ్యవస్థతో రోడ్డు ప్రమదాలు జరుగకుండా అన్నిచర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. వాహనదారులు ఏవైపు నుంచి వస్తున్నారు. సిగ్నల్స్ సమయాన్ని ఏ మొత్తంలో ఏర్పాటు చేయాలి, వాటి నియంత్రణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలి లాంటి వాటిని ట్రాఫిక్ ఏసీపీ ఏ. నారాయణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకనారాయణలతో కలిసి పర్యవేక్షించారు. ముఖ్యంగా బైపాస్‌రోడ్డు, పూలాంగ్ చౌరస్తా, కోర్టుచౌరస్తా, నిఖిల్‌సాయి హోటల్ చౌరస్తా, కృష్ణమందిర్ చౌరస్తాలలో పర్యటించి సిగ్నల్స్ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. నగరంలో రోడ్డు ప్రమదాల నివారణకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. వాహనదారులు సిగ్నల్ జంప్ చేయకుండా చూడాలని తెలిపారు. సిబ్బంది విధుల్లో జాగ్రత్తగా వ్యవహరించి ప్రజలకు ఎటు వంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట పలువురు ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.



ట్రాఫిక్ సిగ్నళ్లను పరిశీలిస్తున్న సీపీ



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాదాల నివారణపై అప్రమత్తంగా ఉండాలి

బోధన్‌రూరల్, ఏప్రిల్ 17: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోధన్ అగ్నిమాపక శాఖ అధికారి గంగాదాస్ అన్నారు. అగ్ని మాపక వారోత్సవాలలో బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ప్రజలతో పాటు వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. సిలిండర్ నుండి గ్యాస్ లీకై మంటలు వస్తే ఎలా అర్పివేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది రమేష్, వాజీద్ పైామద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● ఆసుపత్రిలో అగ్నిమాపక వారోత్సవాలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఏంజె ఆసుపత్రిలో అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు, ఆసుపత్రి సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది పలు సూచనలు చేశారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్‌ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి, ఎల్‌ఎఫ్‌లు ప్రకాష్, అనంత్‌రావు, ఎఫ్‌ఎం వంశీ, రాజ్‌కుమార్, విజయేంధర్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● కొనసాగుతున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

ఖిల్లా: ఆస్పత్రుల్లో విద్యుత్ వినియోగం, ఎల్‌పీజీ గ్యాస్ వినియోగించే సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపకశాఖ అధికారి నర్సింగ్‌రావ్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో సిబ్బందికి ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది కే.మధు, ప్రశాంత్, ప్రశాంత్‌గౌడ్, బి.సురేష్ పాల్గొన్నారు.



ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నా కొడుకును జైల్లో పెట్టేందుకు కుట్ర

● కారు ప్రమాదం కేసును సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారించాలి: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్

బోధన్ రూరల్, ఏప్రిల్ 17 : తన కొడుకు రాహిల్‌ను జైల్లో పెట్టేందుకు కుట్ర జరుగుతోందని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. పంజాగుట్ట కారు ప్రమాదం కేసును సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన దుబాయ్ నుంచి ఓ వీడియోను విడుదల చేశారు. రాజకీయ కుట్రతోనే తన కుమారుడిని కారు ప్రమాదం కేసులో ఇరికించారని ఆరోపించారు. తన కొడుకును జైలులో పెట్టాలని ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, తన కుమారుడికి ఏం జరిగినా పోలీసు ఉన్నతాధికారులదే బాధ్యతని పేర్కొన్నారు. తాను ప్రస్తుతం దుబాయ్‌లో ఉండి చికిత్స తీసుకుంటున్నానన్నారు. పంజాగుట్ట కారు ప్రమాదం ఘటనలో తన కుమారుడు రాహిల్‌పై 21 కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. రాజకీయంగా తనపై కుట్రలు చేస్తున్నారని, ఇందులోకి పిల్లలను లాగొద్దని కోరారు. కారు ప్రమాదం కేసును సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. తన కొడుకు తప్పు చేసినట్లు తేలితే దేనికైనా సిద్ధమని, బహిరంగంగా ఉరి తీసినా ఒప్పుకుంటానని ప్రకటించారు. ఈ కేసుపై న్యాయ పోరాటానికి సిద్ధమని షకీల్ ప్రకటించారు.

హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో శోభాయాత్ర

నవీపేట, ఏప్రిల్17: శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. సీతారామ లక్ష్మణ అంజనేయుడితో కూడిన భారీ చిత్రపటాన్ని ప్రత్యేక రథంలో ఉంచి మండల కేంద్రంలోని పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. భజనలు, నృత్యాలుచేస్తూ హనుమాన్ స్వాములు శ్రీరామకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున హనుమాన్ మాల ధారులు పాల్గొన్నారు.



శ్రీరామశోభాయాత్ర నిర్వహిస్తున్న హనుమాన్ స్వాములు



కళ్యాపూర్‌లో కల్లు అమ్ముతున్న దృశ్యం

ఎస్పీ ఆదేశాలు బేఖాతర్

● రెంజల్‌లో యథేచ్ఛగా మద్యం విక్రయాలు

రెంజల్, ఏప్రిల్17: శ్రీరామ నవమిని పురస్కరించుకుని బుధవారం వైన్స్‌లు, కల్లు దకాణాలు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేయగా రెంజల్‌లో కొం దరు కల్లు ముస్తేదార్లు యథేచ్ఛగా కల్లు విక్రయించారు. మండలకేంద్రంతోపాటు కళ్యాపూర్, బోర్గాం, కందకురి గ్రామాల్లో కల్లు బట్టిలవద్ద యథేచ్ఛగా కల్లు విక్రయించారు. మద్యం విక్రయాలుపై ఎక్సైజ్, పోలీసు అధికారులు కన్నెత్తిచూసిన పాపాన పోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కల్లు విక్రయాలు సాగినా అధికారులు పట్టించుకోలేదు.

మోస్రాలో దొంగతనం

మోస్రా, ఏప్రిల్ 17: మోస్రా మండల కేంద్రంలో నూలు సావిత్రి ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి ఇంటి తాళం పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు. ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లోని బీరువా పగులగొట్టి 3తులాల బంగారు వస్తువులు, 25తులాల వెండి వస్తువులను, కొంత నగదును ఎత్తుకుపోయినట్లు తెలిపారు. సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

I, SAJEEDA BEGUM W/O IQBAL HUSSAIN R/O. H.NO: 5-11-806, YELLAMMAGUTTA, NIZAMABAD, T.S. CHANGED MY NAME AS SAJIDA BEGUM W/O IQBAL HUSSAIN

AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్
FOR SALE
BEAUTICIAN
COMPUTERS
MOBILE REPAIRING
WANTED
ELECTRONICS
EDUCATION
AUTOMOBILES

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282

ఘనంగా సాయిబాబా జన్మదిన వేడుకలు

మోపాల్, ఏప్రిల్17: మాధవనగర్ సాయిబాబా ఆలయంలో బుధవారం సాయిబాబా జన్మదిన వేడుకలను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఏవో రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయిబాబాను ఉయ్యాల పల్లకీలో కూర్చొబెట్టారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్య లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు శ్రీరాముని కల్యాణోత్సవం కూడా ఘనంగా నిర్వహించారు.

రూ.57వేల 420 విలువైన మద్యం స్వాధీనం

వర్ని, ఏప్రిల్17: మండలంలోని సత్యనారాయపురంలో గల ఒక హోటల్‌లో ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి మద్యం విక్రయించడంతో పోలీసులు దాడిచేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు. హోటల్‌లో చేసిన 52 లీటర్ల నిల్వ చేశారని, వీటి విలువ మార్కెట్లో రూ.57,420 రూపాయలు ఉంటుందని ఎస్సై తెలిపారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అదుపులో తీసుకున్నట్లు తెలిపారు.

బెల్ట్‌షాపుపై పోలీసుల దాడి, మద్యం స్వాధీనం

ఖిల్లా, ఏప్రిల్ 17: నగరంలోని 1వ టౌన్ పరిధిలోని మిర్చీ కాంపౌండ్‌లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుపై బుధవారం ఎస్‌హెచ్‌వో డి.విజయ్‌బాబు తన సిబ్బందితో దాడి చేశారు. మద్యం విక్రయిస్తున్న సయ్యద్ బషీర్‌ను అదుపులోకి తీసుకుని ఆయన వద్ద నుంచి 157 మద్యం బాటిళ్లు, 8బీర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



పోలీసులు పట్టుకున్న మద్యం బాటిళ్లు

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: రూరల్ ఎమ్మెల్యే

డిచ్‌పల్లి, ఏప్రిల్17: వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. క్రిస్టియన్ మెడికల్ కళాశాల మెదక్ డయాసిస్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా వైద్యం అందిచడం అభినందనీయమన్నారు. బుధవారం ఆస్పత్రి ఆవరణలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సీఎంసీ కమిటీ సభ్యులు శాంసన్, యేసుబాబు ఉన్నారు.



మందులను అందజేస్తున్న ఎమ్మెల్యే

● మహాలక్ష్మి ఆలయంలో పూజలు

నిజామాబాద్‌రూరల్: జిల్లాకేంద్రంలోని గూపన్‌పల్లి మహాలక్ష్మి ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి దంపతులు పూజలుచేశారు. గంగాస్థాన్ ఫేజ్-2లో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, తదితరులున్నారు.

కోటగిరిలో కుస్తీ పోటీలు

కోటగిరి, ఏప్రిల్ 17: మండలకేంద్రంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని బుధవారం కుస్తీ పోటీలను నిర్వహించారు. కుస్తీపోటీలలో పాల్గొనేందుకు మహారాష్ట్రతోపాటు ఆయా గ్రామాల నుంచి పెద్దఎత్తున కుస్తీవీరులు తరలివచ్చారు. మల్లయోధులు తమ ప్రతిభను చాటారు. రూ.10మొదలుకుని రూ2వేల నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్, కూచి శ్రీనివాస్, బర్ల మధు, సాయిరెడ్డి పాల్గొన్నారు.

'మందకృష్ణపై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం'

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్17: పరోక్షంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగాపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎం ఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మైలారం బాలు అన్నారు. బుధవారం మామిడిపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వుడు స్థానాలను మాదిగలకు టికెట్ కేటాయించకపోవడాన్ని మందకృష్ణ ప్రశ్నిస్తే సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కోఇన్‌చార్జి శ్యామ్‌మాదిగ, ఇన్‌చార్జీ నాగం ప్రదీప్, గుముటు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు

● సీఎం రేవంత్‌రెడ్డివి అన్నీ ఝూటా మాటలు ● గల్ఫ్ కార్మికులపై పార్లమెంట్‌లో చర్చిస్తా: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్

నిజామాబాద్ రూరల్, ఏప్రిల్ 17: బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని, తప్పుడు వాగ్దానాలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బాజిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఎన్నికల సమయంలో 420 హామీలిచ్చారని, ఉచిత బస్సు ప్ర యాణం తప్ప మిగతా 419 హామీలు నీటిమూటలుగా మిగిలాయని ఎద్దేవా చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లు లేక ప్రైవేట్ వ్యక్తులకు రైతులు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఝుటా మాటలు మాట్లాడుతున్నారని, ఆయన మాటలను తెలంగాణ ప్రజలు విశ్వసించడం లేదని బాజిరెడ్డి తెలిపారు. ఎంపీ ధర్మపురి అరవింద్ జిల్లాకు చేసిందేమీ లేదని, 7 నియోజకవర్గాల్లో ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి తీసుకురాలేకపోయాడని విమర్శించారు. అరవింద్ కేవలం సోషల్ మీడియాలోనే యాక్టివ్‌గా ఉంటూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడం లేదని విమర్శించారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జి, మామిడిపల్లి రైల్వేబ్రిడ్జి నిర్మాణంలో ఎంపీగా అరవింద్ చేసిందేమీ లేదని విమర్శించారు. అరవింద్ తనను చూసి కాక ప్రధాని మోడీని చూసి ఓటేయమని అడుతున్నారని అన్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు ఎంపీలు అరవింద్ లోక్‌సభ ఎంపీగా, ధర్మపురి శ్రీనివాస్ రాజ్యసభ ఎంపీగా ఉన్నప్పటికీ జిల్లాకు అభివృద్ధి పనులు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఐదేళ్లలోపట్టభద్రులకు ఏమీ చేయలేదని, ఎంపీగా గెలిపిస్తే పనులు చేస్తాననడం హాస్యాస్పదం అన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మవద్దని బీఆర్‌ఎస్‌కు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే గల్ఫ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేలా పార్లమెంట్‌లో చర్చిస్తానని తెలిపారు. 19న ఎంపీగా బీఆర్‌ఎస్ తరపున నామినేషన్ వేస్తానని, అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. సభకు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు సిర్పరాజు, దర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎనుగందుల మురళి, మీసాల మధుకర్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్దన్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నిజామాబాద్ రూరల్, ఏప్రిల్17: రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని కొత్త కలెక్టరేట్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. జిల్లాకేంద్రంలోని గౌతంనగర్‌కు చెందిన పాల్ తన స్నేహితులు వినోద్, ఉమాకాంత్‌లతోకలిసి బైక్‌పై కలెక్టరేట్ రోడ్డులో గౌతంనగర్‌కు వస్తున్నారు. అదే సమయంలో వేగంగా వెనుక నుంచి తుఫాన్ వాహనం ఢీకొంది. దీంతో బైక్ నడుపుతున్న పాల్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం జిల్లాఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మిగతా ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

నీట మునిగి యువకుడి మృతి

రెంజల్, ఏప్రిల్ 17: మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన మిర్జానవాజ్ బేగ్ (16) బుధవారం కందకుర్తి గోదావరిలో ఈత కొడుతూ నీటిలో మునిగి మృతిచెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్జా నవాజ్‌బేగ్ మధ్యాహ్నం తన స్నేహితులైన మిర్జా యుసుఫ్ బేగ్‌తో కలిసి కందకుర్తి గ్రామ శివారులోని మొగుల్‌పురవద్ద గోదావరి నది వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొడుతున్న సమయంలో అతనికి దమ్ము ఎక్కువవడంతో నీటిలో మునిగిపోయ్యాడని, గమనించిన తోటి స్నేహితుడు యుసుఫ్ బేగ్ రక్షించే ప్రయత్నం చేసి విఫలమైనట్లు తెలిపారు. మృతుడి తండ్రి మిర్జా సలీం బేగ్‌కు ఫోన్‌చేసి సమాచారమిచ్చారు. మృతదేహాన్ని జాలర్ల సహాయంతో వెలికి తీశారు. మిర్జా సలీంబేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఖిల్లా, ఏప్రిల్ 17: నగరంలోని నాల్గోటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. బోర్గాం గ్రామానికి చెందిన దాయిని ప్రదీప్ (28) మోపాల్ నుంచి బోర్గాం వైపు బైకుపై వెళ్తుండగా ఇస్మాయిల్ బీడీకంపెనీ వద్దకు రాగానే బోర్గాం వైపు నుంచి మోపాల్ వైపు వెళ్తున్న లారీ బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయాలపాలైన ప్రదీప్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ ప్రదీప్ మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి బావ నరేష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు.

ఆర్టీసీ తిరుగు ప్రయాణంలో 10శాతం రాయితీ

సుభాష్‌నగర్, ఏప్రిల్ 17: టీఎస్‌ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు మరో శుభవార్త తెలిపింది. ప్రయాణాల్లో రిజర్వేషన్ చేసుకునే సమయంలో అప్ అండ్ డౌన్ టికెట్ బుక్ చేసుకుంటే తిరుగు ప్రయాణంలో టికెట్‌లో 10శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

'మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలి'

పెద్దబజార్, ఏప్రిల్17: మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలని సీపీఐఎంఎల్ చంద్రపుల్లారెడ్డి పార్టీ కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూటకపు ఎన్‌కౌంటర్‌లను ఆపాలని డిమాండ్ చేశారు.